RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 373 | మంగళవారం 05 మే 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ, | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## తమిళనాడు రాజకీయాల్లోకి

# విజయ్ గ్రాండ్ ఎంట్రీ

-పోటీ చేసిన రెండు నియోజకవర్గాల్లోనూ విజయం

-పెరంబూరులో 53 వేల పైచిలుకు ఓట్ల భారీ మెజారిటీ

-తిరుచ్చి ఈస్ట్‌లో 27 వేలకు పైగా ఆధిక్యంతో గెలుపు

-డీఎంకే అభ్యర్థులపై విజయ్ ఘనవిజయం



2

## ప్రజా తీర్పు మార్పు,

# అభివృద్ధి కోసమే- పవన్ కల్యాణ్



2

పశ్చిమ బెంగాల్‌లో చారిత్రక విజయం సాధించిన బీజేపీకి అభినందనలు

తమిళనాడులో ఘన విజయం సాధించిన నటుడు విజయ్‌కు శుభాకాంక్షలు

అసోంలో వరుసగా మూడోసారి గెలిచిన బీజేపీని ప్రశంసించిన పవన్

## తూర్పు భారత పునరుజ్జీవంతోనే 'వికసిత్ భారత్' సాధ్యం

బెంగాల్ విజయంతో శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆత్మ శాంతించి ఉంటుందన్న మోదీ

భయం నీడ నుంచి బెంగాల్ విముక్తి పొందిందని వెల్లడి

ఈసారి శాంతియుత ఓటింగ్ జరిగిందని వ్యాఖ్య

కాంగ్రెస్ పార్టీ 'అర్బన్ నక్సల్స్' ముఠాలా మారిందని తీవ్ర స్థాయిలో విమర్శలు



2

## ఇకపై 24 గంటల్లోనే

# వాహన రిజిస్ట్రేషన్..

## సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ 24 గంటల్లో పూర్తి చేసేలా కీలక నిర్ణయం

ప్రభుత్వ సేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై సలహా మండలి ఏర్పాటు

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవాలని ఆదేశం

2



# రవాణా వ్యయం తగ్గింపు అత్యంత కీలకం

- ఏపీ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్లుగా నిలపాలన్న సీఎం చంద్రబాబు
- పారిశ్రామిక క్లస్టర్లకు రోడ్డు, రైల్, పోర్టు కనెక్టివిటీ తప్పనిసరి
- పరిశ్రమలు, మౌలిక వసతులు, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి
- ప్రతి జిల్లాలో మెగా ఇండస్ట్రియల్ పార్క్.. యువతకు ఉపాధి కల్పన

## ఏపీ ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్.. సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

ఆంధ్రప్రదేశ్‌లో తయారయ్యే స్థానిక ఉత్పత్తులను ప్రపంచ స్థాయి బ్రాండ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్పత్తుల నాణ్యతను పెంచడంతో పాటు, వాటికి ప్రపంచ మార్కెట్ కల్పించేందుకు అవసరమైన పటిష్ఠమైన ప్రణాళికలతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఏపీ సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో 'ప్రొడక్ట్ పర్ఫెక్షన్ క్లస్టర్ల' ఏర్పాటుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఈ క్లస్టర్లు చోదకశక్తులుగా మారాలని ఆకాంక్షించారు.పారిశ్రామిక క్లస్టర్లకు సమగ్రమైన లాజిస్టిక్స్ కనెక్టివిటీని అందించడం అత్యంత కీలకమని సీఎం నొక్కిచెప్పారు. ఉత్పత్తుల తయారీ కేంద్రాలకు రోడ్డు, రైలు, పోర్టు మార్గాలను అనుసంధానం చేయడం ద్వారా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. రవాణా వ్యయం తగ్గితేనే ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్‌లో పోటీతత్వం పెరుగుతుందని, అంతిమంగా పరిశ్రమలకు, రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుతుందని ఆయన వివరించారు. ఈ క్లస్టర్లకు నీరు, విద్యుత్, కోల్డ్ చైన్, వేర్ హౌసింగ్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా లాజిస్టిక్స్ ఇంటిగ్రేషన్ మ్యాపింగ్ జరగాలని సూచించారు.

2



## విజయ్‌కి అభినందనలు..

# దీదీకి సానుభూతి

### : ఎన్నికల ఫలితాలపై జగన్

తమిళనాడు ఎన్నికల ఫలితాలపై స్పందించిన ఏపీ మాజీ సీఎం జగన్

నటుడు విజయ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపిన జగన్

తొలి ఎన్నికల్లోనే అతిపెద్ద పార్టీగా నిలవడం గొప్ప విషయమని ప్రశంస

బెంగాల్ ఫలితాల నేపథ్యంలో దీదీకి సానుభూతి ప్రకటించిన జగన్

2



దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్న వేళ ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ముఖ్యంగా తమిళనాడులో నటుడు దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) తొలి ఎన్నికల్లోనే సంచలన ప్రదర్శన చేయడంపై ఆయన ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు జగన్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు.

## గత ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్ల అప్పు భారం మోపింది: - నారాయణ

నెల్లూరు దస్తగిరి నగర్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన నారాయణ

ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని వ్యాఖ్య

రాష్ట్ర ఆర్థిక స్థితిని చక్కదిద్దుతున్నామని వెల్లడి



2

## కేరళలో పదేళ్ల వామపక్ష పాలనకు ముగింపు

### కాంగ్రెస్ కూటమి ఘన విజయం

కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమికి స్పష్టమైన మెజారిటీ

దేశంలో కమ్యూనిస్టుల పాలనలో ఉన్న చివరి రాష్ట్రం కూడా పరాజయం

ప్రభుత్వ వ్యతిరేకతే ఎల్డీఎఫ్ ఓటమికి కారణమని విశ్లేషణ

కొన్ని కీలక స్థానాల్లో గెలిచి ఉనికి చాటుకున్న బీజేపీ



RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# ప్రజా తీర్పు మార్పు, అభివృద్ధి కోసమే

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అసోం, కేరళ, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై స్పందించారు. ఈ ఫలితాలు మార్పు, అభివృద్ధి పట్ల ప్రజల ఆకాంక్షను స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని ఆయన అన్నారు. కొన్ని రాష్ట్రాల్లో అభివృద్ధికి పట్టం కట్టగా, మరికొన్ని చోట్ల ప్రజలు నిర్ణయాత్మక మార్పును కోరుకున్నారని విశ్లేషించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ ప్రకటన విడుదల చేశారు.“నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో వెలువడిన ఎన్నికల ఫలితాలు.. అభివృద్ధి, స్పష్టమైన మార్పుల కోసం ప్రజలు ఎంతగా ఎదురుచూస్తున్నారో స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రజాతీర్పును నేను మనస్ఫూర్తిగా గౌరవిస్తున్నాను. అస్సాం, పుదుచ్చేరి ప్రజలు అభివృద్ధికి పెద్దపీట వేసే నాయకత్వాన్ని మరోసారి ఆశీర్వదించగా, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ ఓటర్లు రాజకీయ మార్పును కోరుకున్నారు.ముఖ్యంగా, పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ చరిత్రాత్మక విజయం సాధించడం నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ వ్యూహరచన, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజకీయ చాతుర్యంతో ఈ గెలుపు సాధ్యమైంది. ఈ సందర్భంగా సువేందు అధికారికి, బీజేపీ నాయకత్వానికి నా హృదయపూర్వక అభినందనలు. అక్రమ చొరబాట్లు, శాంతిభద్రతల సమస్యలతో సతమతమవుతున్న బెంగాల్‌లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడనుండటం శుభపరిణామం.అదేవిధంగా, అస్సాంలో వరుసగా మూడోసారి బీజేపీని గెలిపించి, రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్న శ్రీ హిమంత బిశ్వ శర్మ గారికి నా అభినందనలు. కేరళలో విజయం సాధించిన యూడీఎఫ్ నాయకత్వానికి, పుదుచ్చేరిలో గెలిచిన ఎన్డీయే మిత్రపక్షాలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.ఇక తమిళనాడులో అద్భుత విజయం సాధించిన ‘తమిళగ వెట్రి కళగం’ అధ్యక్షుడు, నటుడు విజయ్ కి నా ప్రత్యేక అభినందనలు. రాజకీయాల్లోకి వచ్చి, తొలి ఎన్నికల్లోనే విశ్వసనీయ ప్రత్యామ్నాయంగా నిలవడం ప్రజల మార్పు ఆకాంక్షకు నిదర్శనం. తమిళనాడు ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు ఆయన నిబద్ధతతో పనిచేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను“ అని పవన్ వివరించారు.

# ఇకపై 24 గంటల్లోనే వాహన రిజిస్ట్రేషన్..

రాష్ట్రంలో వాహన రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. వాహనం కొనుగోలు చేసిన చోటే రిజిస్ట్రేషన్ పూర్తిచేసేలా, వాహన డీలర్లనే అదనపు రిజిస్ట్రేషన్ అథారిటీగా గుర్తిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ విధానం ద్వారా కేవలం 24 గంటల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావాలని, ప్రజలకు ఎలాంటి జాప్యం, ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అధికారులను స్పష్టంగా ఆదేశించారు. ఈ నిర్ణయంతో వాహనదారులు రిజిస్ట్రేషన్ కోసం రవాణా శాఖ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తప్పనుంది.

సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందాలని, అందుకు అనుగుణంగా అధికారులు వినూత్న ఆలోచనలు చేయాలని దిశానిర్దేశం చేశారు.

ప్రభుత్వ సేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగాన్ని మరింత పెంచాలని సీఎం సూచించారు. ఏఐని సమర్థంగా వాడుకునేందుకు నిపుణులతో ఒక సలహా మండలిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, రాష్ట్రంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఒక వర్క్‌షాప్ నిర్వహించాలని చెప్పారు. ముఖ్యంగా మైనింగ్ కార్యకలాపాల పర్యవేక్షణకు మధ్యప్రదేశ్ డ్రోన్ వ్యవస్థను ఎలా వినియోగిస్తుందో అధ్యయనం చేసి, ఏపీలోనూ ఆ విధానాన్ని అమలు చేయాలని సూచించారు.

రాష్ట్రంలో తీవ్రమవుతున్న ఎండలు, వడగాల్పుల నేపథ్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ‘అవేర్‘ సాంకేతికతను వాడుకోవాలన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో వడదెబ్బ తగలకుండా మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు.

రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా, ప్రతి జిల్లా కలెక్టర్‌కు తక్షణ అవసరాల నిమిత్తం రూ. 1 కోటి చొప్పున నిధులు విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, బోర్ల మరమ్మతులు చేపట్టాలని స్పష్టం చేశారు.

ప్రభుత్వ పథకాల అమలు తీరును, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు సీనియర్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. కార్యదర్శుల స్థాయి అధికారులు నెలలో 3 రోజులు, శాఖాధిపతులు (హెచ్ఓడీలు) 6 రోజులు, జిల్లా కలెక్టర్లు 8 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలతో మమేకం కావాలన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణకు కాల్ సెంటర్ ద్వారా వివరాలు సేకరించాలని సూచించారు. అత్యవసర సేవలు మినహా మిగతా అన్ని ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లోనే అందించాలని స్పష్టం చేశారు. చేపల వేట నిషేధం ముగిశాక, ‘అవేర్‘ డేటా ఆధారంగా చేపలు సమృద్ధిగా లభించే ప్రాంతాల వివరాలను మత్స్యకారులకు తెలియజేయాలని ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తమిళనాడు రాజకీయాల్లోకి విజయ్ గ్రాండ్ ఎంట్రీ

ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత దళపతి విజయ్ తన రాజకీయ అరంగేట్రాన్ని ఘనంగా చాటారు. తొలిసారి ఎన్నికల బరిలో దిగిన ఆయన, పోటీ చేసిన రెండు నియోజకవర్గాల్లోనూ భారీ మెజారిటీతో విజయం సాధించి తమిళనాడు రాజకీయాల్లో సంచలనం సృష్టించారు. పెరంబూరు, తిరుచిరాపల్లి ఈస్ట్ స్థానాల నుంచి గెలుపొంది అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారు.వివరాల్లోకి వెళితే, పెరంబూరు నియోజకవర్గంలో విజయ్ తన సమీప ప్రత్యర్థి, డీఎంకే అభ్యర్థి ఆర్.డి. శేఖర్‌పై ఏకంగా 53,715 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో విజయ్‌కు 1,20,365 ఓట్లు రాగా, శేఖర్‌కు కేవలం 66,650 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇక్కడ పీఎంకే అభ్యర్థి మూడో స్థానంలో నిలిచారు.అదేవిధంగా, తిరుచిరాపల్లి ఈస్ట్ నియోజకవర్గంలోనూ విజయ్ విజయ పరంపర కొనసాగించారు. ఇక్కడ డీఎంకే అభ్యర్థి ఎస్. ఇనిగో ఇరుదయరాజ్‌పై 27,416 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ స్థానంలో విజయ్‌కు 91,381 ఓట్లు, ఇరుదయరాజ్‌కు 63,965 ఓట్లు లభించాయి. అన్నాడీఎంకే అభ్యర్థి మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఈ మేరకు తన విజయాలపై విజయ్ ఎన్నికల అధికారి నుంచి సర్టిఫికెట్లు అందుకున్నారు.రాజకీయాల్లోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే రెండు చోట్ల గెలవడం ద్వారా, దశాబ్దాలుగా పాతుకుపోయిన ద్రవిడ పార్టీలకు విజయ్ గట్టి పోటీ ఇవ్వనున్నారనే సంకేతాలు పంపారు.

# తూర్పు భారత పునరుజ్జీవంతోనే ‘వికసిత్ భారత్‘ సాధ్యం

పశ్చిమ బెంగాల్ సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రదర్శించిన అద్భుతమైన పనితీరుపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. బెంగాల్‌లో పార్టీకి లభించిన అపూర్వ విజయం వల్ల, ఆ రాష్ట్రాన్ని భారత్‌లో అంతర్భాగంగా ఉంచేందుకు పోరాడిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆత్మకు ఎంతో శాంతి చేకూరి ఉంటుందని ఆయన భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. సోమవారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విజయోత్సవ సభలో ఆయన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఆయన పంచెకట్టులో రావడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

**శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆత్మ శాంతించి ఉంటుంది**

ప్రధాని మోదీ తన ప్రసంగంలో జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ సేవలను గుర్తు చేసుకున్నారు. “దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు ముఖర్జీ ఒక గొప్ప యుద్ధమే చేశారు. ఈ రోజు బెంగాల్ ఫలితాలతో ఆయన ఆత్మ ఎంతో శాంతించి ఉంటుంది. 1951లో భారతీయ జనసంఘ్ (బీజేపీకి పూర్వ రూపం) స్థాపించి, దేశం కోసం జీవించాలి, దేశం కోసం మరణించాలి అనే సందేశాన్ని ప్రతి కార్యకర్తకు ఇచ్చారు. దేశమే ప్రథమం అనే మంత్రాన్ని అనుసరించేవారు ప్రాణత్యాగానికి కూడా వెనుకాడరని తన జీవితం ద్వారా నిరూపించారు“ అని మోదీ కొనియాడారు. బెంగాల్ ప్రజలు దశాబ్దాల భయం నీడ నుంచి విముక్తి పొందేందుకు బీజేపీకి అవకాశమిచ్చారని, వారికి సుపరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

**భయం, హింస నుంచి విముక్తి**

బెంగాల్ రాజకీయ సంస్కృతిలో మార్పు రావాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ అన్నారు. “గతంలో బెంగాల్ ఎన్నికలంటే హింస, భయానక వాతావరణం, అమాయకుల మరణాలు అనే వార్తలు వచ్చేవి. కానీ ఈసారి ప్రశాంతంగా ఓటింగ్ జరిగింది. ఓటింగ్ సమయంలో ఒక్క ప్రాణం కూడా పోలేదు. ప్రజాస్వామ్య పండుగలో ప్రజల గొంతు వినిపించింది. తొలిసారిగా భయంపై ప్రజాస్వామ్యం గెలిచింది“ అని ఆయన పేర్కొన్నారు. ఇకపై బెంగాల్‌లో హింస, ప్రతీకార రాజకీయాలకు స్వస్తి పలికి, శాంతియుత వాతావరణంలో అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్ని పార్టీలకు ఆయన పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్ ఒక ‘అర్బన్ నక్సల్స్‘ ముఠా**

ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై, ముఖ్యంగా కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. “నారీ శక్తి వందన్ అధినియం“ను వ్యతిరేకించిన కాంగ్రెస్, డీఎంకేలను మహిళా ఓటర్లు శిక్షించారని అన్నారు. “అడవుల్లో అంతరించిపోతున్న మావోయిజం ఇప్పుడు కాంగ్రెస్‌లో పాతుకుపోయింది. ఆ పార్టీ ‘అర్బన్ నక్సల్స్‘ ముఠాలా మారింది. ప్రపంచం తిరస్కరించిన కమ్యూనిజం భావజాలంతో కాంగ్రెస్ చేతులు కలుపుతోంది“ అని సంచలన ఆరోపణలు చేశారు. దేశ సంస్కృతి, ఆకాంక్షలను అర్థం చేసుకోలేక కాంగ్రెస్ రోజురోజుకూ కుంచించుకుపోతోందని విమర్శించారు. సమాజ్‌వాదీ పార్టీ కూడా మహిళా వ్యతిరేక విధానాల వల్ల వారి ఆగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

**గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు కమలం**

తన ప్రసంగంలో ప్రధాని మోదీ గంగా నదితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు గంగా నది ప్రవహించే అన్ని రాష్ట్రాల్లో (ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, బెంగాల్) ఇప్పుడు బీజేపీ-ఎన్డీయే అధికారంలో ఉండటం గర్వకారణమని అన్నారు. 2014లో కాశీలో నామినేషన్ వేసేందుకు వెళ్లినప్పుడు, “నన్ను ఎవరూ పిలవలేదు, నన్ను ఎవరూ పంపలేదు... సాక్షాత్తు గంగా మాతే నన్ను పిలిచింది“ అని చెప్పిన మాటలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు గంగా మాత ఆశీస్సులు పార్టీపై ఉన్నాయని, అదే అనుభూతి కలుగుతోందని తెలిపారు.

**తూర్పు భారత పునరుజ్జీవంతోనే ‘వికసిత్ భారత్‘**

“వికసిత్ భారత్ ఏ2047“ లక్ష్య సాధనలో తూర్పు భారతదేశం పాత్ర అత్యంత కీలకమని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. “పాత రోజుల్లో అప్పటి బీహార్, బెంగాల్, ఒడిశా భారత గొప్పతనానికి మూడు స్తంభాలుగా ఉండేవి. కళింగ (ఒడిశా) సముద్ర వాణిజ్యంలో, అంగ (బీహార్) పత్తి, పట్టు వ్యాపారంలో, బంగ (బెంగాల్) సాంస్కృతిక కేంద్రంగా విలసిల్లాయి. వికసిత్ భారత్ సాధించాలంటే ఈ మూడు స్తంభాలను పునరుజ్జీవింపజేయాలి. ఈ మూడు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో పయనించేందుకు బీజేపీపై విశ్వాసం ఉంచడం సంతోషంగా ఉంది“ అని ఆయన అన్నారు. విజయం సాధించిన ఇతర పార్టీలకు అభినందనలు తెలుపుతూ, కేంద్ర ప్రభుత్వం వారికి పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.

# రవాణా వ్యయం తగ్గింపు అత్యంత కీలకం

సమీక్షలో భాగంగా విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లలో అభివృద్ధి చేయనున్న పారిశ్రామిక క్లస్టర్లపై విస్తృతంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వ ‘భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన‘ (భవ్య) పథకం కింద చేపట్టనున్న పారిశ్రామిక, కెమికల్ పార్కుల అభివృద్ధిపై సీఎం అధికారులతో చర్చించారు. 2026-27 నాటికి ఏర్పాటు కానున్న రేర్ ఎర్త్ మినరల్ పార్క్, ఈస్ట్ కోస్ట్ ఇండస్ట్రియల్ కారిడార్, కంటైనర్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్‌తో పాటు 175 ఎంఎస్ఎంఈ పార్కులను క్లస్టర్ల వారీగా అభివృద్ధి చేసే అంశంపై ప్రణాళికలను పరిశీలించారు.పారిశ్రామిక అభివృద్ధి ఫలాలు గ్రామీణ ప్రాంతాలకు, రైతులకు కూడా అందాలని సీఎం ఆకాంక్షించారు. పారిశ్రామిక క్లస్టర్లలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను భాగస్వామ్యం చేయడం ద్వారా రైతులు పండించిన పంటలకు మంచి ధర లభించేలా చూడాలన్నారు.

‘పరిశ్రమలు-మౌలిక సదుపాయాలు-పర్యాటకం‘ అనే త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగాలని నిర్దేశించారు. ప్రతి జిల్లాలో ఒక మెగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసి స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.పరిశ్రమల ఏర్పాటుతో పాటు వాటికి అనుబంధంగా ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేయాలని చంద్రబాబు సూచించారు. ‘వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్‘ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించి, ఏపీని అగ్రస్థానంలో నిలపాలని దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా యువతలో నైపుణ్యాభివృద్ధి జరగాలని, ఇందుకోసం యూనివర్సిటీల్లో హైబ్రీడ్ విధానంలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టే ఆలోచన చేయాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, పరిశ్రమలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, అటవీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విజయ్‌కి అభినందనలు.. దీదీకి సానుభూతి

“నా ప్రియ సోదరుడు విజయ్‌కు హృదయపూర్వక అభినందనలు. రాజకీయాల్లోకి వచ్చి, తొలిసారి పోటీ చేసిన ఎన్నికల్లోనే అతిపెద్ద పార్టీగా అవతరించడం నిజంగా గొప్ప విషయం. ప్రజాసేవలో మీరు ప్రారంభించిన ఈ కొత్త అధ్యాయంలో మీకు మరింత శక్తి, విజయం చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను. దేవుడు మీకు తోడుగా ఉండాలి“ అని జగన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.అదే సమయంలో, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల సరళిని ఉద్దేశిస్తూ అక్కడి పరిణామాలపై కూడా జగన్ స్పందించారు. “దీదీకి నా సానుభూతి తెలియజేస్తున్నాను. గెలుపు బాటలో ఉన్న బీజేపీకి, ఇతరులకు అభినందనలు“ అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తాజా సమాచారం ప్రకారం, పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ 22 స్థానాల్లో గెలిచి 175 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, తమిళనాడులో విజయ్ పార్టీ 19 స్థానాల్లో నెగ్గి, మరో 88 స్థానాల్లో ముందుంజలో ఉంది. మొత్తమ్మీద విజయ్ పార్టీ తమిళనాడులో ప్రభంజనం సృష్టిస్తోంది.

# కేరళలో పదేళ్ల వామపక్ష పాలనకు ముగింపు

కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో పదేళ్ల వామపక్ష పాలనకు తెరపడింది. కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) చారిత్రాత్మక విజయం సాధించింది. పినరయి విజయన్ నేతృత్వంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్) ప్రభుత్వంపై ప్రజలు స్పష్టమైన వ్యతిరేక తీర్పు ఇచ్చారు. ఈ ఫలితంతో దేశంలో కమ్యూనిస్టుల పాలనలో ఉన్న చివరి రాష్ట్రం కూడా వారి చేజారినట్లయింది.మొత్తం 140 అసెంబ్లీ స్థానాలున్న కేరళలో ప్రభుత్వం ఏర్పాటుకు 71 సీట్లు అవసరం కాగా, యూడీఎఫ్ కూటమి 102 స్థానాలతో తిరుగులేని విజయం అందుకుంది. మరోవైపు, అధికార ఎల్డీఎఫ్ కూటమి 35 స్థానాలతో సరిపెట్టుకుంది. ఎన్డీయే కూటమి 3 చోట్ల గెలిచి ఉనికిని చాటుకుంది. ఏప్రిల్ 9న ఎన్నికలు జరగగా, మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టారు. ప్రభుత్వ వ్యతిరేకత, అవినీతి ఆరోపణలే ఎల్డీఎఫ్ ఓటమికి ప్రధాన కారణాలని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ విజయంపై ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పందిస్తూ.. ఎల్డీఎఫ్ ప్రభుత్వ అహంకారం, అవినీతికి వ్యతిరేకంగా ప్రజలిచ్చిన తీర్పు ఇదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ మాట్లాడుతూ.. తాము ఊహించిన దానికంటే గొప్ప విజయం లభించిందని అన్నారు. ఫలితాల నేపథ్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు యూడీఎఫ్ సన్నాహాలు చేస్తోంది.

# గత ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్ల అప్పు భారం మోపింది : నారాయణ

నెల్లూరు జిల్లాలో అభివృద్ధి పనులకు మంత్రి నారాయణ శ్రీకారం చుట్టారు. దస్తగిరి నగర్‌లో రూ. 1.43 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నెల్లూరు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ తీరుపై మండిపడుతూ.. గత పాలకులు రాష్ట్రంపై రూ. 10 లక్షల కోట్ల అప్పుల భారం మోపడమే కాకుండా, పరిశ్రమలు తరలిపోయేలా చేశారని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని విమర్శించిన ఆయన, ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని ధీమా వ్యక్తం చేశారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
మంగళవారం 05 మే 2026

# యాసంగి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**లిమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు**





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 4:-
రంగారెడ్డి జిల్లా: రాష్ట్రంలో 2025-26 యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా, వేగవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు.
సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులతో కలిసి వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు కూడా ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. టార్పాలిన్ కవర్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, రైతులు తమ ధాన్యం కుప్పలను ఎత్తైన ప్రదేశాల్లో నిల్వ చేయాలని సూచించారు. గాలివానల కారణంగా కవర్లు ఎగిరిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తేమ కొలిచే పరికరాలు, ప్యాడి క్లీనర్ యంత్రాలు అందుబాటులో ఉండాలని తెలిపారు. వాతావరణ శాఖ అధికారులు వర్ష సూచనలను ముందుగానే రైతులకు తెలియజేసి అప్రమత్తం చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, రవాణా ప్రక్రియలో ఎలాంటి అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. హమాలీలు, వాహనాల కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని చెప్పారు. గ్రామ, మండల స్థాయి అధికారులు ప్రతి కొనుగోలు కేంద్రాన్ని నిరంతరం పర్యవేక్షించాలని, మే నెలాఖరుకల్లా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు.
రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపట్టిన ఈ ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత, జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత, జిల్లా మేనేజర్ హరీష్, జిల్లా సహకార అధికారి సుధాకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

**రాయపోల్ రైతు కుటుంబానికి రూ.50 వేల ఆర్థికసాయం అందజేసిన రంగారెడ్డి**

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 4:-
ఇబ్రహీంపట్నం, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యుడు మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశించారు. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని రైతులు ధాన్యం కుప్పల వద్ద ఎక్కువసేపు వేచి ఉండకుండా, ఉదయం వేళల్లోనే తూకం ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో వడదెబ్బకు గురై రైతు గౌరయ్య మృతి చెందిన ఘటనపై ఎమ్మెల్యే స్పందించారు. ఘటనపై వివరాలు తెలుసుకుని, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం దండుమైలారం సహకార కేంద్రం ద్వారా రూ.50 వేల తక్షణ ఆర్థికసాయం అందజేశారు. ప్రభుత్వం తరఫున పరిహారం అందేలా చర్యలు తీసుకుని, గౌరయ్య కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.
కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని అధికారులను హెచ్చరించిన ఎమ్మెల్యే, టెంట్లు మరియు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైన మేరకు సంచులు, తూకం పరికరాలు, తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉంచి, ధాన్యం త్వరితగతిన తరలించేలా చూడాలని



సూచించారు. రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురునాథ్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఇబ్రహీంపట్నంలో కాలువలపై కబ్జాలు, అధికారుల చర్యలతో తొలగింపు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 4:-
రంగారెడ్డి జిల్లా: ఇబ్రహీంపట్నం మండలంలోని ఇబ్రహీం భాష దర్గా వెనుక ఉన్న చెరువు కాలువపై కొంతమంది అక్రమంగా కబ్జా చేయడం స్థానికంగా కలకలం రేపింది. కాలువ మార్గాన్ని అడ్డుకుంటూ పైపులు ఏర్పాటు చేసి నీటి ప్రవాహాన్ని మళ్లించే ప్రయత్నాలు జరిగినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం బయటపడడంతో స్థానికులు వెంటనే ఇరిగేషన్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.
ఫిర్యాదు అందుకున్న వెంటనే స్పందించిన ఇరిగేషన్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కాలువను ఆక్రమించి వేసిన పైపులను తొలగిస్తూ, కాలువను మునుపటి స్థితికి తీసుకురావడానికి చర్యలు చేపట్టారు. చెరువులకు నీటి సరఫరా సజావుగా సాగేందుకు కాలువల పరిరక్షణ అత్యంత కీలకమని అధికారులు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చెరువులు, కాలువలు ప్రజల ఆస్తి అని, వాటిపై ఎలాంటి కబ్జాలను సహించబోమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకునేలా చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామస్థులు కూడా అధికారుల చర్యలను స్వాగతిస్తూ, కాలువలను కాపాడడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. చెరువులు, కాలువలు సక్రమంగా ఉంటేనే వ్యవసాయం, భూగర్భ జలాల స్థాయి మెరుగుపడుతుందని వారు అభిప్రాయపడ్డారు.



ఇటీవల కాలంలో కాలువలు, చెరువులపై కబ్జాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఘటనపై అధికారులు చూపిన స్పందనకు స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అక్రమాలపై కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు

# (గురువులకు నీరాజనం.. జ్ఞాపకాల పల్లకిలో పూర్వ విద్యార్థులు

హైదరాబాద్ ఎస్టేట్ 4మే 2026
మంచిర్యాల జిల్లా
కాల చక్రం 24 ఏళ్లు వెనక్కి తిరిగింది. పలక బలపం పట్టిన చేతులు పలకరింపుల కోసం పరితపించాయి. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని భీమా గార్డెన్‌లో ఆదివారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 2001-2002 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అట్టహాసంగా జరిగింది. పూల వర్షంతో గురువులకు స్వాగతం పలికారు. రెండు దశాబ్దాల తర్వాత కలుసుకున్న మిత్రులు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు పూల వర్షంతో ఘన స్వాగతం పలికి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. అనంతరం గురువులకు శాలువాలు కప్పి, పూల మాలలు వేసి, పుష్పగుచ్ఛాలతో పాటు జ్ఞాపికలను అందజేసి పాదాభివందనం చేశారు. ఈ బ్యాచ్ విద్యార్థుల స్నేహంలో ఒక ప్రత్యేకత ఉంది. వీరంతా ప్రాథమిక పాఠశాల (ప్రైమరీ స్కూల్) వరకు కలిసి చదువుకున్నారు. ఆ తర్వాత హైస్కూల్ విద్యకు వచ్చేసరికి బాలురు బాలుర పాఠశాలలో, బాలికలు బాలికల పాఠశాలలో చేరి విడిపోయారు. మళ్ళీ ఇన్నాళ్లకు, అంటే దాదాపు రెండున్నర దశాబ్దాల తర్వాత అందరూ ఒకే వేదికపైకి రావడం విశేషంసుమారు 24 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒకరినొకరు కలుసుకోవడంతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ప్రస్తుత హోదాలను పక్కన పెట్టి, చిన్ననాటి పేర్లతో పిలుచుకుంటూ అందరూ ఒక్కటయ్యారు. తరగతి గదిలో అల్లరి, ఆటపాటలు, ఉపాధ్యాయుల శిక్షణ వంటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. ఒకరి క్షేమ సమాచారాలను మరొకరు అడిగి తెలుసుకుంటూ ఆత్మీయంగా గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము చదువు చెప్పిన విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో స్థిరపడి, తమను గుర్తుంచుకొని ఇలా సన్మానించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. మిత్రులంతా కలిసి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల అనుబంధాలు మరింత బలపడతాయని పూర్వ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.





# మోదీ సభకు బిజెపి అభిమానులు భారీగా తరలిరావాలి

**యాచారం బీజేపీ పిలుపు యాచారం మండలం బిజెపి మండల అధ్యక్షుడు జరుపుల విజయ్**



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 4:-
యాచారం, మే 10న సికింద్రాబాద్‌లో నిర్వహించనున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో యాచారం మండలంలో బీజేపీ మండల అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకుడు మర్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, మోదీ పాల్గొనే సభను విజయవంతం చేయడానికి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో ప్రజలను సభకు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మధుకర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకుడు తాండ్ర రవీందర్, సీనియర్ నాయకులు నాగిని యాదయ్య, ఆంబోజి జగదీశ్ యాదవ్, గోగికర్ రమేష్, డెరంగుల రాజు, సర్పంచులు విజయ్ కుమార్, నీలం రమేష్, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.
అనంతరం యాచారం మండల కేంద్రంలో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని నాయకులు టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.

# ప్రజావాణిలో 89 ఫిర్యాదులు, తక్షణ పరిష్కారానికి ఆదేశాలు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 4:-
రంగారెడ్డి జిల్లా, సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 89 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి వినిపిస్తూ అర్జీలు సమర్పించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందుతున్న వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిరంతరం పరిశీలిస్తూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. విభాగాల వారీగా అందిన ఫిర్యాదుల్లో రెవెన్యూ శాఖకు 24, ఇతర శాఖలకు 65 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 89 వినతులు నమోదు అయ్యాయి. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ నుంచి ప్రారంభమైన రైతు వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇదే సమయంలో జనాభా గణన-2027 నేపథ్యంలో స్వీయ గణన కార్యక్రమంపై కూడా అవగాహన కల్పించారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ స్వీయ గణనలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. స్వీయ గణన కోసం అందుబాటులో ఉన్న వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ డిక్లరేషన్ ఐడీ పొందాలని, ఏప్రిల్ 26 నుంచి ప్రారంభమైన ఈ ప్రక్రియ మే 10 వరకు కొనసాగుతుందని తెలిపారు. సర్వే సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు ఐడీ వివరాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో పాటు వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు

# మల్లన్నను దర్శించుకున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 4:-
ఇబ్రహీంపట్నం కేంద్రంలో ఘనంగా నిర్వహించిన శ్రీ మల్లికార్జున స్వామి వారి కల్యాణ మహోత్సవాల్లో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. యాదవ సోదరుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నాదంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. రంగారెడ్డి భక్తులతో కలిసి స్వామివారికి మొక్కులు చెల్లించి, ఇబ్రహీంపట్నం ప్రాంత ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ, మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.



సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం పెంపొందించుకోవడం ఎంతో అవసరమని, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. భక్తి భావంతో చేసే పూజలు మనసుకు శాంతి, జీవనానికి దిశానిర్దేశం ఇస్తాయని అన్నారు. యువత కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు భారీగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in



# 8సాహెబ్ నగర్ చౌరస్తాలో ఘనంగా విజయోత్సవ సంబరాల





8ఎస్ కే డి నగర్ చౌరస్తా
8సాహెబ్ నగర్ చౌరస్తాలో ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ సంబరాలలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు గారు, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి గారు, మేడ్చల్ జిల్లా ప్రబారి, ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగారెడ్డి గారు మరియు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారు మరియు డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు గారు పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అస్సాం, వెస్ట్ బెంగాల్ పుదుచ్చేరిలో కాషాయ జెండా రెపరెపలాడిందని, బిజెపి అఖండ విజయం దేశ అభివృద్ధి మోదీ గారితోనే సాధ్యమని మరోసారి నిరూపితం చేయడం జరిగింది, రాబోయే కాలంలో తెలంగాణ గడ్డ పైన కూడా కాషాయ జెండా రెపరెపలాడుతుందని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ రావు, రఘురాం నేత, శంకరయ్య గౌడ్, శేఖర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రేమ్ నాథ్, ప్రభాకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మహేష్ గౌడ్, నారాయణ రావు,రవిశంకర్, శరత్ కుమార్, చిన్న యాదవ్, మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మహిళ నాయకురాలు దేవిక, ప్రసన్న, సౌమ్య, నాయకులు పీసపాటి శ్రీనివాస్, చిత్రంజన్,కిషోర్, శ్రీనివాసరావు, ప్రభాకర్ యాదవ్, రామకృష్ణ, సుధీర్ కుమార్, రాజేందర్ రెడ్డి, కాంతారావు, రాజేందర్, శబరి, కామేష్, మణిపాల్ రెడ్డి, వెంకటేష్, సురేష్ కుమార్, వినీల్, దిలీప్ గౌడ్, నాగేష్, సిద్దేశ్వర్, యోగి యాదవ్, ప్రదీప్ గౌడ్, సాయి శంకర్, నివాస్, చందు మరియు తదితరులు ఉన్నారు.

# బెంగాల్‌లో బీజేపీ ఘన విజయం, రాజకీయాల్లో కొత్త దిశ

## -ప్రజా తీర్పుతో మారిన సమీకరణాలు,

## బెంగాల్‌లో బీజేపీ ప్రభంజనం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 4:-
దేశ రాజకీయాల్లో కీలక పరిణామంగా పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించింది. ఈ విజయంతో రాష్ట్ర రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అస్సాం, పుదుచ్చేరి వంటి ప్రాంతాల్లో కూడా బీజేపీకి లభించిన మద్దతు పార్టీ బలాన్ని మరింత పెంచింది.
ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా సోషల్ మీడియా కో-కన్వీనర్ తోలుపునూరి రమేష్ గౌడ్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా బీజేపీకి మద్దతు తెలిపిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు చూపిన విశ్వాసమే పార్టీకి ప్రధాన బలం అని పేర్కొన్నారు. దేశంలో ఎవరైనా నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తే, ప్రజలే వారికి తగిన సమాధానం ఇస్తారని అన్నారు.
కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ విమర్శలు చేసినా పార్టీ నాలుగు రాష్ట్రాల్లో బలహీన స్థితిలో ఉందని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా నిలిచిన కొన్ని ప్రాంతీయ పార్టీలను కూడా విమర్శిస్తూ, మహిళలే వారిపై ప్రజాస్వామ్య రీతిలో తీర్పు ఇచ్చారని అన్నారు.
తెలంగాణ రాజకీయాలపై కూడా వ్యాఖ్యానిస్తూ, ఒకప్పుడు అధికారంలో ఉన్న నాయకులు కేంద్ర నాయకత్వానికి గౌరవం ఇవ్వకపోవడం వల్లే ప్రజల తీర్పు మారిందని తెలిపారు. ఇదే విధంగా తమిళనాడు, పశ్చిమ బెంగాల్ నాయకులు కూడా ప్రజల అభిప్రాయాన్ని గౌరవించకపోవడంతో రాజకీయంగా వెనుకబడ్డారని వ్యాఖ్యానించారు.
పశ్చిమ బెంగాల్‌లో దీర్ఘకాలంగా అధికారంలో ఉన్న పార్టీల ప్రభావం తగ్గిపోవడం, బీజేపీ దాదాపు 190కి పైగా సీట్లు సాధించడం ప్రజలలో వచ్చిన మార్పుకు నిదర్శనమని తెలిపారు. ఈ ఫలితాలు కేవలం పార్టీ విజయమే కాకుండా, ప్రజాస్వామ్యంలో ఓటు శక్తి ఎంత ముఖ్యమో చూపిస్తున్నాయని అన్నారు.



రాజకీయాల్లో మార్పు సహజమని, ప్రజల అభిప్రాయం ఎప్పుడైనా మారవచ్చని, అదే ప్రజాస్వామ్య బలమని ఈ ఎన్నికలు మరోసారి నిరూపించాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

# ఐదు రాష్ట్రాల ఎన్నికలలో మూడు రాష్ట్రాలు పశ్చిమబెంగాల్ అస్సాం

(హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 4 )
పుదుచ్చేరి రాష్ట్రాలలో బిజెపి అధికారంలోకి రావడం సంతోషకర విషయమని రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ విముక్తి భారత్ పూర్తి చేయడం దగ్గరలో ఉందని బిజెపి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి అన్నారు ఈరోజు ఎన్నికలలో బిజెపి గెలవడంతో బిజెపి కందుకూరు మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో కందుకూరు మండల చౌరస్తాలో పటాకాయలు పేల్చి స్వీట్స్ పంచి పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అయిపోయిందని తెలంగాణలో కూడా రాబోయే ఎన్నికలలో బిజెపి జెండా ఎరవేసి కాంగ్రెస్ విముక్తి భారత్ ని దేశ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పల్లె కృష్ణ గౌడ్ జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సాద మల్లారెడ్డి జిల్లా నాయకులు జిట్టా రాజేందర్ రెడ్డి నల్లబోలు నరసింహారెడ్డి బుక్క సత్యనారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శి గౌర ప్రభాకర్ దేశం సత్తిరెడ్డి సోమరాజు వెంకటేష్ రవీందర్ గౌడ్ కళ్లెం సుధాకర్ రెడ్డి పులిమామిడి సర్పంచ్ రమేష్ రాములు కళ్యాణ్ చెన్నారెడ్డి మాసన్న గారి వెంకట్ రెడ్డి నవీన్




నరసింహ సురేష్ అనంత్ సత్యం గౌడ్ ఆంజనేయులు ఢిల్లీ అనిల్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారులి

# మల్లన్న కళ్యాణ మహోత్సవం, యాదవుల ఐక్యత, సేవా పరంపరకు నేతల ప్రశంసలు

## - నియోజకవర్గ జర్నలిస్ట్ యూనియన్ ఎఖౌజీ (ఎ-143) అధ్యక్షుడు సురమోని సత్యనారాయణ

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 4:-
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో జరిగిన శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అపూర్వ భక్తి వాతావరణంలో ఘనంగా సాగింది. ఆలయ పరిసరాలు భక్తులతో కళకళలాడుతూ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ పవిత్ర వేడుకలో ప్రముఖ నాయకుడు జెర్కోని రాజు, 17వ వార్డు కౌన్సిలర్ మడుపు లక్ష్మమ్మతో కలిసి స్వామివారి ఆశీస్సులు పొందారు. జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ సూరమోని సత్యనారాయణతో పాటు పలువురు స్థానిక ప్రముఖులు, యువ నాయకులు, సామాజిక కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ యాదవ సమాజం సంప్రదాయాలను కాపాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఎంతో శ్రద్ధతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సమాజంలో ఐక్యతను బలోపేతం చేస్తూ సేవాభావంతో ముందుకు సాగే యాదవులు నిజంగా ఆదర్శప్రాయమని కొనియాడారు. వారి కృషి గ్రామీణ సంస్కృతికి బలమైన ఆధారమని ప్రశంసించారు. కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు హారతులు, భజనలు, ప్రత్యేక అర్చనలతో పాల్గొని స్వామివారి కృపను పొందారు. ఈ మహోత్సవాన్ని విజయవంతం చేసిన



నిర్వాహకులను, సేవకులను నాయకులు అభినందించారు.

# రంగారెడ్డిపాలమూరు పథకంపై టీఆర్ఎస్ పోరాటం

## లిఈనెల 8న భారీ ఆందోళనకు పిలుపు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 4:-
హైదరాబాద్‌లో జరిగిన కీలక భేటీతో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) రాజకీయంగా కొత్త దిశగా అడుగులు వేస్తోంది. పార్టీ రాష్ట్ర నాయకత్వంతో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి సమావేశమై, జిల్లాలో పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించారు.
ఈ సందర్భంగా జిల్లాలో గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసే కార్యాచరణపై వివరాలు వెల్లడించారు. “కొత్త తరం కోసం.. కొత్త స్వరం” అనే నినాదంతో యువతను ఆకర్షిస్తూ, ప్రజల భాగస్వామ్యంతో పార్టీ ఆశయాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్టు తెలిపారు.
ప్రత్యేకంగా రంగారెడ్డిపాలమూరు ఎత్తిపోతల పథకంపై జరుగుతున్న జాప్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తీరును నిరసిస్తూ ఈ నెల 8న భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, రైతులు, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ పడకుండా ముందుకు సాగుతామని, రాబోయే రోజుల్లో జిల్లా రాజకీయాల్లో టీఆర్ఎస్ ప్రభావం మరింత పెరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు



# మందమర్రి & రామకృష్ణాపూర్ స్విమ్మింగ్ పూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీ.జీ.ఎం (పర్సనల్) సిహెచ్. అశోక్.

హైదరాబాద్ ఎస్టేట్ 04 మే
మంచిర్యాల జిల్లా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మందమర్రి ఏరియా డీజీఎం (పర్సనల్) సిహెచ్. అశోక్ సోమవారం స్థానిక స్విమ్మింగ్ పూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్విమ్మింగ్ పూల్ వద్ద ఉన్న వసతులను, నీటి శుద్ధీకరణ ప్రక్రియను పర్యవేక్షించారు. అనంతరం స్విమ్మింగ్ కోచ్‌లకు, మరియు ఈత నేర్చుకుంటున్న వారి కి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్విమ్మింగ్ పూల్ వద్ద నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈత నేర్చుకునే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోచ్‌లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, భద్రతా ప్రమాణాల విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. భద్రత ప్రథమం ఈత నేర్చుకునే వారు మరియు సందర్శకుల భద్రత విషయంలో ఎటువంటి అశ్రద్ధ వహించరాదని, కోచ్‌లు నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు.సిమ్మింగ్ పూల్ పరిసరాల్లో క్రమశిక్షణను పాటించాలని, శిక్షణ పొందుతున్న వారు కోచ్‌ల సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, సిమ్మింగ్ పూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కేరళంలో కాంగ్రెస్ కూటమి విజయంపై కేఎల్ఆర్ హర్షం



హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 04:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కేఎల్ఆర్ మాట్లాడుతూ...కేరళంలో యూడిఎఫ్ కూటమి విజయం సాధించటంపై మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని భారీ ఆధిక్యం సాధించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ముఖ్యనాయకుల ప్రచారం కలిసి వచ్చిందని కేఎల్ఆర్ అన్నారు. అగ్రనేత రాహూల్ గాంధీ ని కేరళం ప్రజలు నమ్మారని తెలిపారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల మాదిరిగానే కేరళంలో పలు సంక్షేమ పథకాలను యూడిఎఫ్ ప్రభుత్వంలో అమలు చేసేందుకు కేంద్ర నాయకత్వం తీసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఘన విజయానిచ్చిన కాంగ్రెస్ శ్రేణులకు లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# నన్ను డీజీపీగా చూడాలన్న కోరికే అమ్మను బతికించింది:

## -సీవీ ఆనంద్ భావోద్వేగం...

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్.
తెలంగాణ నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన సీవీ ఆనంద్ తన తల్లిని ఉద్దేశించి భావోద్వేగభరిత వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తన తల్లిని కలిసి ఆమె ఆశీస్సులు తీసుకున్న ఆయన, ఈ సందర్భంగా తన మనసులోని మాటలను పంచుకున్నారు. తన తల్లి గత నవంబర్ నుంచి జనవరి వరకు తీవ్ర అనారోగ్యంతో బాధపడ్డారని, ఆ సమయంలో ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉండేదని గుర్తుచేసుకున్నారు..."ప్రస్తుతం అమ్మ ఆరోగ్యం మెరుగైంది, కానీ ఇంకా మంచానికే పరిమితమయ్యారు. తన కొడుకును ఈ రాష్ట్రానికి డీజీపీగా చూడాలన్న ఆమె బలమైన కోరికే, అనారోగ్యం నుంచి ఆమెను బయటపడేసిందని నేను బలంగా నమ్ముతున్నాను" అని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. డీజీపీగా తన నియామకం గురించి తెలిసి తన తల్లి ఎంతో ఆనందపడ్డారని, ఆమె సంతోషం చూసి తానూ ఉప్పొంగిపోయానని వివరించారు..



# దసామాజిక సేవకు గుర్తింపుగా గంట శ్రావణ్‌కు ప్రతిష్టాత్మక దళిత రత్న

హైదరాబాదు ఎస్టేట్ ప్రతినిధి మే 4:-
హైదరాబాద్: తెలంగాణలో సామాజిక సేవలో చురుకైన పాత్ర పోషిస్తున్న యువ నాయకుడు గంట శ్రావణ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ‘దళిత రత్న’ అవార్డును ప్రదానం చేసింది. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయన సేవలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని అందజేసింది.ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న గంట శ్రావణ్, సమాజంలో వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ముఖ్యంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం, యువతలో అవగాహన పెంపు, సామాజిక చైతన్యం కల్పించడం వంటి అంశాల్లో ఆయన కృషి విశేషంగా నిలుస్తోంది.ఎస్సీ, ఎస్టీ మరియు బడుగు బలహీన వర్గాల యువతను ముందుకు తీసుకురావడంలో ప్రత్యేక దృష్టి సారిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్‌తో సమన్వయం చేస్తూ, నగరిగారి ప్రీతంతో కలిసి కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కూడా తన వంతు కృషి కొనసాగిస్తున్నారు.సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న గంట శ్రావణ్‌కు ‘దళిత రత్న’ అవార్డు లభించడం పట్ల పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు



# భారతీయ జనతా పార్టీ శ్రేణుల ఆనందోత్సవాలు.





కందుకూరు, ఇటీవల దేశంలో జరిగిన ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ పశ్చిమ బెంగాల్ అస్సాం పాండిచ్చేరి రాష్ట్రాలలో మెజారిటీ స్థానాలను గెలుచుకొని ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకొనుటకు కావలసిన ఆదిక్యతను సాధించుకున్న నేపథ్యంలో పట్టణ భాజపా కార్యాలయంలో నియోజకవర్గంలోని భాజపా శ్రేణులు మిఠాయిలు పంచుకొని స్థానిక తపాలా కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి బాణాసంచాను కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మునుపెన్నడు లేనివిధంగా భారతీయ జనతా పార్టీ విజయాన్ని సాధించడం ఆనందదాయకమని పాల్గొన్న వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చుండి మురళీధర్ లింగసముద్రం మండల అధ్యక్షులు ఏడుకొండలు యాదవ్ సీనియర్ నాయకులు ముప్వల భూషయ్య ఘట్టమనేని హరిబాబు మన్నేపల్లి వరప్రసాదరావు జొన్నాదుల సురేష్ ఎస్టి నాయకులు జగన్నాథం వైకుంఠం ఎస్సీ నాయకులు జిమోజెస్ భారతీయ జనతా పార్టీ అభిమానులు విశ్వ హిందు పరిషత్ జిల్లా అధ్యక్షులు ఉప్పుటూరి కొండప నాయుడు ఆర్ఎస్ఎస్ నాయకులు ఆకురాతి బలరామకృష్ణమూర్తి భాజపా నాయకులు అమలనాధుని మాల్యాద్రి నాయుడు పానెం గాంధీ సంగనమాల్యాద్రి సాధు మాల్యాద్రి గట్టుపల్లి గౌరీ శంకర్ కృష్ణ వేముల సుబ్బారావు తాడికొండ కోటయ్య నల్లమోలు వెంకట మురళీకృష్ణ గోనుగుంట వేణుగోపాల్ దార్ల రాజ్యలక్ష్మి సాధన ఇస్కాల సురేంద్ర నాగినేని ప్రసాదు కూచిపూడి డేవిడ్ కరుణ అజయ్ రెడ్డి పాకల శ్రీనివాసులు డాల్డా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు మండల కేంద్రమైన గుడ్లూరులోనూ బిజెపి శ్రేణులు బస్టాండ్ సెంటర్లో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు వరుణ్, మాజీ అధ్యక్షులు ఇన్నమూరి సుధాకర్, ఎయిర్టెల్ చిన్న, నాగరాజు, శివ, హరి తదితరులు పాల్గొన్నారు

# కైకలూరు శాసనసభ్యులు, మాజీమంత్రివర్యులు, గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ డా. కామినేని శ్రీనివాస్ పర్యటన వివరాలు:




05/05/2026, మంగళవారంఉదయం

10:00 గంటలకు ముదినేపల్లిలో ఎంపీడీఓ కార్యాలయం నందు "స్వచ్ఛ - ఆంధ్రా" లో భాగంగా మండలంలోని పంచాయితీలకు స్వచ్ఛ రధాలను (మూడు చక్రాల రిక్షాలు) పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం

03:00 గంటల నుంచి రాత్రి 08:00 గంటల వరకు వరహాపట్నం ఇంటి వద్ద అందరికి అందుబాటులో ఉంటారు.రాత్రి వరహాపట్నం ఇంటి వద్ద ఉంటారు.

# మహానాడును విజయవంతం చేద్దాం

## - ఎం ఎల్ ఏ నాగేశ్వరరావు

కందుకూరు,

నియోజకవర్గ పార్టీ ముఖ్య నేతలతో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం సమావేశం నిర్వహించారు.ఈనెల 27,28,29 తేదీలలో నెల్లూరు దగ్గర జరగబోయే పసుపు పండుగ మహానాడు విజయవంతం కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.3 రోజుల కార్యక్రమాలకు నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో నేతలు, కార్యకర్తలు హాజరయ్యేలా వారిని సన్నద్ధం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నిచోట్లా విజయం సాధించేలా, ఇప్పటి నుంచే ఒక ప్రణాళికతో ముందుకెళ్లాలని, ఓటరు జాబితాలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని వారికి సూచించారు.సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీనరసింహం, పట్టణ నేతలు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, నియోజకవర్గ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనికతోపాటు క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# మనం అందరం మహానాడుకు సంఘీభావం తెలుపుదాం

**- సభను సక్సెస్ చేసే బాధ్యత మనం తీసుకుందాం - తెలుగు తమ్ముళ్లకు ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పిలుపు**

**- 34 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**







కావలి, మే 04:
కావలి నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులమైన మనం అందరం జిల్లాలో జరగనున్న మహానాడు కార్యక్రమానికి సంఘీభావం తెలిపి సభను విజయవంతం చేద్దామని టిడిపి తమ్ముళ్లకు కావలి శాసనసభ్యులు డివి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కావలి పట్టణం టిడిపి కార్యాలయంలో నియోజకవర్గంలోని పలువురికి 34 లక్షల రూపాయల విలువ కలిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది.ముందుగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ఈనెల 27, 28,29 తేదీలలో జరగనున్న మహానాడు కార్యక్రమంతో జిల్లా లో పండుగ వాతావరణం నెలకొంటుందని తెలిపారు. అది మన జిల్లా అదృష్టంగా భావిస్తున్నట్లు, టిడిపి శ్రేణులు అందరం కూడా భావించాలన్నారు. రాష్ట్రం లోని 175 నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, నాయకులు, టిడిపి పెద్దలు రావడం జరుగుతుందని, ఆయా నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించనున్నట్లు తెలిపారు. పార్టీ తీసుకునే నిర్ణయాలపై ఈ చర్చలో తీర్మానాలు జరుగుతాయన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జన్మదినం ఈనెల 28వ తేదీన అద్భుతంగాజరుపుకుంటామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతి కోసం చేపట్టిన అంశాలను సమాజానికి తెలియచేసే కార్యక్రమం ఉంటుందన్నారు. 29వ తేదీన పెద్ద బహిరంగ సభ నిర్వహించి పార్టీ శ్రేణులు మాట్లాడతారన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంపికైన యువ నాయకులు నారా లోకేష్ ఎంపిక అయిన సందర్భంగా,మొట్టమొదటి సారిగా నెల్లూరు జిల్లాలో మహానాడు కార్యక్రమంలో ప్రత్యేకమైన ప్రసంగం చేయనున్నట్లు తెలిపారు. సంకీర్ణ ప్రభుత్వం ద్వారా ఎంతో ప్రగతిని అందించిన తెలుగుదేశం పార్టీ భాగస్వామ్యంతో కూడా ప్రసంగం చేస్తారన్నారు. అలాగే భవిష్యత్ కార్యాచరణ పై ప్రసంగించేందుకు, నిర్ణయాలు తీసుకునేందుకు నెల్లూరు జిల్లా కేంద్రం కావటం ఎంతైనా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలోని క్షేత్రస్థాయి నుంచి అన్ని స్థాయిలలో ఉండే తెలుగు తమ్ముళ్లు అందరికీ ఓ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మరొకసారి కార్యాచరణ వివరిస్తానన్నారు. మహానాడు కార్యక్రమానికి వచ్చే వారందరికీ మధ్యలో మన కావలి నియోజకవర్గం ఉండటం వలన అందరికీ తగిన సదుపాయాలు అందించాల్సిన అవసరం మన పైన ఎంతైనా ఉంటుందని అందుకు అందరూ సహకరించి, వస్తున్న పార్టీ శ్రేణులకు చేయూతనందించే కార్యక్రమంలో మనం అందరం ఉండాలని పిలుపునిచ్చారు. ఈనెల 26న మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఈ మహానాడు కార్యక్రమానికి భూమి పూజ జరుగుతుందన్నారు. కనుక అందరం కూడా బాధ్యతగా ఈ కార్యక్రమం లో పాల్గొని, కావలి నియోజక వర్గానికి మంచి పేరు తెచ్చేవారంగా ఉండాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆశీస్సులతో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి చేతుల మీదుగా 40 మంది లబ్ధిదారులకు మొత్తం 37 లక్షల 76 వేల 317 రూపాయల విలువైన చెక్కులు అందజేశారు. అత్యవసర పరిస్థితుల్లో చికిత్స కోసం ఎల్ఓసీ కింద 1 లక్ష 10 వేల 343 రూపాయల సహాయాన్ని కూడా మంజూరు చేశారు. ఇప్పటి వరకు 25 మందికి 76 లక్షల రూపాయల ఎల్ఓసీ ఆర్థిక సహాయం అందించగా, గతంలో 1607 మందికి పైగా లబ్ధిదారులకు మొత్తం 9 కోట్ల 17 లక్షల 10 వేల 527 రూపాయల ఆర్థికసహాయం అందించినట్లు తెలిపారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు,కావలి మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, బోగోలు మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, మాజీ సోమశిల చైర్మన్ కండ్లగుంట మధు బాబు నాయుడు,టిడిపి నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సంయుక్త విద్యార్థులను అభినందించిన బివి రత్నమ్మ ఫౌండేషన్ ఫౌండర్ ఎం వి ఎన్ ప్రసాద రావు





కావలి,

ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో సంయుక్త సేవా సంస్థ ద్వారా చదువుకుంటున్న నలుగురు విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ప్రణవి 519 మార్కులతో ప్రతిభ కనబరిచిన సందర్భంగా నేడు కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో బి వి రత్నమ్మ ఫౌండేషన్ ఫౌండర్ ఎం వి ఎన్ ప్రసాద రావు ముగ్గురు విద్యార్థులను అభినందించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా ఎం వి ఎన్ ప్రసాద రావు మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ఆర్థిక సహాయంతో చదువుకుంటూ సంస్థకు తల్లి తండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకోని వచ్చినందుకు అభినందనలు తెలిపారు. సామాన్యులను సైతం అగ్రస్థానంలో నిలిపేది చదువేనని తెలిపారు.ఈ విద్యార్థులు చదువుకోవడానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన దాతలను, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్రను కూడా ప్రత్యేకంగా అభినందించారు.పై కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంయుక్త కార్యాలయంలో స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ ఇస్తున్న ఉపాధ్యాయులు కళ్యాణ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు ఉచితముగా టోపీలు పంపిణీ..-ఏ. పి. పి మృదుల



కావలి

వేసవి కాలంలో ఎక్కువగా ఎండల తీవ్రత పెరిగినందున ప్రతి ఒక్కరూ టోపీలు ధరించి,ఎక్కువగా మంచి నీరు తీసుకొని రక్షణ పొందాలని కావలి న్యాయస్థానాల అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఏ పి పి)కె.మృదులపేర్కొన్నారు.సోమవారం లైఫ్ లైన్ ఫౌండేషన్ తాటికొండ నవీన్ ఆధ్వర్యంలో బాటసారులకు, రోడ్డు మార్గంలో చిరు వ్యాపారం చేసుకునే పేదలకు ఉచితముగా టోపీలుపంపిణీ చేయడం జరిగినది.ఏ.పి పి మృదుల మాట్లాడుతూ వడదెబ్బలు తగలకుండా బాటసారులు మంచినీరు ఎక్కువగా తీసుకుని టోపిలు ధరించి ఉష్ణోగ్రత తీవ్రంగా ఉన్నందున రక్షణ పొందాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు మాలకొండ రెడ్డి మాట్లాడుతూ,రోడ్ మర్జింలో పూలు ,కూరగాయలు, పండ్లు,అమ్ముకుని జీవించే పేదలు ఎండల తీవ్రతను తట్టుకొని ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ పోషణ నిమిత్తం జాగ్రత్తలు తీసుకోవాలని కోరినారు. అలాగే ప్రభుత్వం వారు చలివేంద్రాలు అలాగే దాతలు కూడా చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని కోరినారు. ఈ కార్యక్రమాన్ని లైఫ్ లైన్ ఫౌండేషన్ మరియు బ్లడ్ డోనర్ తాటికొండ నవీన్ ఆధ్వర్యంలో ఉచితంగా టోపీలను పేదలకు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అని కొనియాడారు.

# వెంకట అభ్యాస్ స్కూల్ విద్యార్థుల అద్భుత ఫలితాలు..

## -.ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేతుల మీదుగా ఘన సత్కారం..

కావలి,
కావలి పట్టణంలోని గాయత్రి నగర్లో ఉన్న వెంకట అభ్యాస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి ఆకట్టుకున్నారు.
పాఠశాల కరస్పాండెంట్ కొండప నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులు అద్భుత మార్కులు సాధించి కావలికి పాఠశాలకు,కీర్తి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొండపనాయుడు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు కలిసి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.టెన్త్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే ఘనంగాసత్కరించారు.
విద్యార్థుల ప్రతిభను అభినందించిన ఎమ్మెల్యే, కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్లే విద్యార్థులు ఇలాంటి విజయాలు సాధిస్తారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల్లో చి. అమృత 593 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, చి.ప్రణీత్,ఎస్కే అమన్ ఇద్దరూ 590 మార్కులు సాధించారు.బి. గౌతమి 589,ఎం.మోహిత్ మరియు ఎన్.హేమ, రుద్రశ్రీ ఇద్దరూ 588 మార్కులు, ఏ. లక్ష్మీ ప్రగతి, ఎం.సింధుశ్రీ లు 586 మార్కులు సాధించారు. జి. హరితశ్రీ 580 మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచారు.ఈ విజయాలు పాఠశాల యొక్క నాణ్యమైన బోధనకు నిదర్శనమని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందేలా కృషి చేయాలనిసూచించారు.
విద్యార్థులు తమ విజయాన్ని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అంకితం చేస్తూ,భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొని విద్యార్థులనుఅభినందించారు.





RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# సౌలహాళ్లి గ్రామంలో ప్రభుత్వం నుండి తీసుకున్న ఇళ్ళ పట్టాల బాధితులకు న్యాయం చేయండని మంత్రాలయం ఎమ్మార్వో గారికి అర్జీ ఇప్పించిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం



మంత్రాలయం మే 4: మంత్రాలయం మండలం సౌలహళ్లి గ్రామ సర్వేనెంబర్ 19/బి=2.89ఎకరములు విస్తీర్ణం 1995 సంవత్సరమున ప్రభుత్వానికి అదే గ్రామానికి చెందిన ఒక దళిత కుటుంబం కొనుగోలు చేయగా, ప్రభుత్వం నుండి బ్యాడ్జి నెంబర్ తో సహా ఆర్థిక సాయం కూడా అందించగా, ఈ భూమిని గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన దళితులకు దాదాపు 50 మందికి పైగా ప్రభుత్వం నుండి పట్టాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వానికి కొనుగోలు చేసిన భూ యజమాని అక్రమంగా మాభూమి మాదని హైకోర్టు నందు పిటిషన్ వేసి, ఎలాంటి కోర్టు ఉత్తర్వులు లేకున్నా,ఈ భూమిలోకి ఎవరు వెళ్లకూడదని 145 సెక్షన్ స్థానిక తహసిల్దార్ గారు అమలు చేసినప్పటికి దౌర్జన్యంగా ప్రభుత్వానికి కొనుగోలు చేసిన భూ యజమాని సాగు చేస్తూ చట్టాన్ని ధిక్కరిస్తూ ఉన్నారని నేడు ప్రభుత్వం నుండి ఈ స్థలంలో ఇళ్ల పట్టాలు పొందిన దళిత బాధితులు నుండి ఎమ్మార్వో గారికి అర్జీ ఇప్పించి, ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ సౌలహళ్లి గ్రామంలో మాదిగ కులానికి చెందిన 50 మంది ఇళ్ల పట్టాల లబ్ధిదారులను నివాసం ఏర్పాటు చేయనివ్వకుండా దౌర్జన్యంగా అదే మాదిగ కులానికి చెందిన ఒక కుటుంబం అడ్డుకుంటుంది. ఈ ఇళ్ల పట్టాలు వివాదంపై గౌరవ హైకోర్టుకు ఇరువురు వెళ్లడంతో గౌరవ హైకోర్టు వారు ఎవిక్షన్ ఆర్డర్ రద్దు చేయడంతో స్థానిక తాసిల్దార్ వారు ఎవిక్షన్ ఆర్డర్ కౌంటర్ వేయడం కాదు ఆర్డర్ తో పాటు కారణాలు కూడా చూపించాలని గౌరవ హైకోర్టు రద్దు చేయడం జరిగింది. కాబట్టి వెంటనే ఈ భూమిని పునః పరిశీలించి సౌలహళ్లి ఇళ్ల పట్టాలు బాధితులకు అనుకూలంగా ఆర్డర్ తో పాటు కారణాలు చూపించి హైకోర్టుకు తొందరగా కౌంటర్ వేయాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గ నాయకులు దేవరపాటి అనిల్ కుమార్ మాదిగ జై భీమ్ ఎమ్మార్పీఎస్ సౌలహళ్లి గ్రామ నాయకులు దేవదాసు ఏసేపు,జోజప్ప, పౌలయ్య యేసయ్య, జేమ్స్ మరియు ఇళ్ల పట్టాల బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# రేపల్లె ఆర్డిఓ కార్యాలయంలో పి జి ఆర్ ఎస్ కు 11 అర్జీలు......ఆర్డిఓ శ్రీదేవి



బాపట్ల జిల్లా రేపల్లె . రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం రేపల్లె నందు రెవెన్యూ డివిజనల్ అధికారి వారి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించుట జరిగింది వివరములు మొత్తం 11 వచ్చినట్లు ఆర్డీవో బి శ్రీదేవి తెలిపారురేపల్లె మున్సిపాలిటీ నుండి షేక్ కమర్జహాన్ అనువారికి చెరుకుపల్లి మండలం కనగాల గ్రామం నందు భూమి కలదని సదరు భూమి ఆన్లైన్ నందు నమోదు చేయవలసిందిగా కోరుతూ

. భట్టిప్రోలు మండలం పెద్దపల్లి గ్రామ నివాసి అయిన సుఖవాసి సతీష్ మరియు వీరవల్లి శివరామకృష్ణ అనువారికి పెద్దపులివరు గ్రామం నందు ఇంటిని వేసిన స్థలము కలదని సదర స్థలమును సర్వే చేయవలసిందిగా కోరుతూ . చెరుకుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామ నివాసి అయిన మత్రివాడ సామ్రాజ్యం పొన్నపల్లి గ్రామం నందు భూములు కలవని సదర భూమిని ఆన్లైన్ నందు నమోదు చేయవలసిందిగా కోరుతూ నిజాంపట్నం మండలం కోణఫలం గ్రామ నివాసి అయిన జొన్న అన్నపూర్ణమ్మ అనువారికి నిజాంపట్నం మండలం ఆముదాలపల్లి రెవెన్యూ నందు భూమి కలదని సదరు భూమిని ఆన్లైన్ నందు నమోదు చేయవలసిందిగా కోరుతూ . భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామ ప్రజలు ఐలవరం పెద్దవరం వేమవరం సురేపల్లి మీదుగా ఉన్న మురుగు కాలవను పూడిక తీయవలసినదిగా కోరుతూ . రేపల్లె మండలం పెనుమూడి గ్రామ ప్రజలు సుమారు 300 మంది చిన్న సన్న కారు రైతులకు మామిడి తోటల కలవని మామిడి తోటలు గల లంక భూములలో ప్రభుత్వం వారిచే కరెంటు సౌకర్యాలు కల్పించవలసినదిగా కోరుతూ రేపల్లె మండలం మైనేని వారి పాలెం నుండి ఉయ్యూరు సాంబయ్య అనువారు వారి పొలమునకు బండ్ల పాట ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ

పట్టణ ఆదర్శ వేదిక రేపల్లె వారి తరపున యడ్లపల్లి కిషోర్ బాబు అనువారు పెనుమూడి వారధి దగ్గర నుండి మోర్ తోట దేవాలయం వరకు పూల మొక్కలు ఫలసాయి మొక్కలు చిన్నపాటి షెల్టరు మొదలైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ . భట్టిప్రోలు మండలం వేమవరం గ్రామ నివాసి అయిన వల్లూరు వెంకటేశ్వరమ్మ అనువారికి నిజాంపట్నం మండలం ఆముదాలపల్లి శివారు నందు భూమి కలదని సదరు భూమిని సర్వే చేయవలసినదిగా కోరుతూ

రేపల్లె మండలం గ్రామ నివాసి అయిన కే కోటేశ్వరరావు అనువారు చౌడేపాలెం అంగన్వాడి వన్ లో పనిచేయుచున్న అంగన్వాడి అంగన్వాడి వర్కర్ పై చేసిన ఫిర్యాదు . .

రేపల్లె మున్సిపాలిటీ 4 వ వార్డుకి చెందిన వేమూరి వసంత కుమార్ అని వారికి 86% అంగవైకల్యం కలదని వారికి దివ్యాంగుల పెంచిన 15 వేల రూపాయలు మంజూరు చేయవలసిందిగా కోరుతూ

మొత్తం 11 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు వీటిని సంబంధిత శాఖల అధికారులకు సమస్యను పరిష్కారం నిమిత్తం పంపడం జరిగిందని తెలిపారు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

**సింహాద్రిపురం**

కడప జిల్లా సింహాద్రిపురం మండలం దిద్దేకుంటలో విద్యార్థి వల్లెపు హరి (20) స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు సంప్ లో పడి నీట మునిగి మృతి చెందాడు. స్నేహితులు రక్షించలేకపోయారు. అగ్నిమాపక సిబ్బంది హరిని బయటకు తీసేలోపే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కొర్రపాడులో వైభవంగా సాగిన శివలింగం ప్రతిష్ఠ

**రాజుపాలెం**

రాజపాలెం మండలం కొర్రపాడులో ఆదివారం శివాలయం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరిపై శివయ్య అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, అర్చకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో శివయ్యకు పూజలు చేశారు.

# ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక శిక్షణ

**చెన్నూరు**

చెన్నూరు మండలం బయనపల్లె రైతు భరోసా కేంద్రంలో ఏపీ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ ప్రోగ్రామ్ కింద సీఆర్పీలు, సహాయకులకు శిక్షణ ఇచ్చారు. 'ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్' ప్రదర్శన, 'ఏనీ టైమ్ మనీ' క్షేత్ర సందర్శన జరిగింది. మండల వ్యవసాయ అధికారి కె. శ్రీదేవి ప్రకృతి వ్యవసాయం వల్ల నేల సారం, పంట దిగుబడిపై ప్రయోజనాలను వివరించారు. వర్షాభావ పరిస్థితులలో బిజామృతం, బూడిద, పేడతో విత్తన గుళికల తయారీని కె. యమ్. టి. వివరించారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలి

**పులివెందల**

రాబోయే రోజుల్లో ప్రకృతి వ్యవసాయమే రైతులకు మేలు చేస్తుందని ఏడీఏ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సోమవారం పులివెందుల మండలం అచ్చువెల్లిలో పీఎండీఎస్ విధానంలో సాగుచేసిన పంటలపై అవగాహన కల్పించారు. ద్రవ, ఘన జీవామృతం, పీఎండీఎస్ పద్ధతి, ఐదు అంతస్తుల నమూనా, ఫ్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ ద్వారా నవధాన్యాలను విత్తన గుళికలుగా తయారుచేసి ఖాళీ భూముల్లో చల్లే విధానంపై శిక్షణ ఇచ్చారు.

# టిప్పు సుల్తాన్ మతసామరస్యానికి ప్రతీక

**కడప**



ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మక్బూల్ బాషా, అహ్మద్ బాబు బాయ్ సోమవారం కడప నగరంలో జరిగిన టిప్పు సుల్తాన్ 227వ వర్ధంతి సభలో మాట్లాడుతూ, టిప్పు సుల్తాన్ చరిత్రను వక్రీకరిస్తూ ఆయనను హిందూ వ్యతిరేకిగా చిత్రీకరించడం దారుణమని మండిపడ్డారు. ఆయన తన పాలనలో శృంగేరి శారదాంబ, నంజన్గూడు, శ్రీరంగపట్నం ఆలయాలకు వెండి పాత్రలు, భూములు దానం చేసి పునరుద్ధరించారని, అలాంటి గొప్ప దేశభక్తుడిపై తప్పుడు ప్రచారం మానుకోవాలని వారు హితవు పలికారు.






-ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేతుల మీదుగా ఘన సత్కారం..


